మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



# భూత్పూర్‌లో అంగరంగ వైభవంగా శకటోత్సవం

**-మునప్ప జాతరకు పోటెత్తిన భక్తజనం, - మరో నాలుగు రోజుల పాటు జాతర**

**భూత్పూర్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** భూత్పూర్‌లో వెలసిన మహిమాన్విత మునిరంగస్వామి జాతర మహోత్సవాలు గడిచిన మూడ్రోజులుగా అంగరంగవైభవంగా సాగుతున్నాయి.ఆదివారం సాయంత్రం స్వామివారి గుడి చుట్టూ శకటోత్సవం(ఎద్దుల బండ్ల ప్రదర్శన) కన్నులపండువగా నిర్వహించారు.ఆదివారం సంత రోజు కావడంతో ఎద్దుల బండ్ల ప్రదర్శన,సంత జనాలతో భూత్పూర్ హైవేతో పాటు మునిరంగస్వామి దేవాలయం రోడ్డు జనంతో కిక్కిరిసిపోయింది.గోవింద నామస్మరణలతో ఆలయం రోడ్డు మార్మోగింది.పార్టీలకతీతంగా ఆయా పార్టీల నాయకులు,భక్తులు,భజన మండలి సభ్యులు,మునిరంగస్వామి ఆలయ కమిటీ సభ్యులు ప్రదర్శనలో పాల్గొని తరించారు.డప్పు వాయిద్యాలు,డీజేల పాటలు,డోలు సన్నాయిల మేళవింపుతో స్వామివారికి శకటోత్సవ నిర్వహణ సాగింది.జాతర మహోత్సవాలు మరో నాలుగు రోజుల పాటు సాగనున్నాయి.ఆది,సోమవారాలలో భక్తుల వినోదం కోసం ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జీ బోరింగ్ నర్సింహులు తెలిపారు.



భక్తులతో కిటకిటలాడుతున్న భూత్పూర్ మునిరంగస్వామి ఆలయ ప్రాంగణం



పోస్టల్ బ్యాలెట్ నిర్వహణపై తగు సూచనలు చేస్తున్న కలెక్టర్ సంతోష్

## పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**గద్వాల ఫిబ్రవరి 8,ప్రభాతవార్త:**మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వహించే అధికారులు తమ సొంత పురపాలికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు నిర్వహిస్తున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు ఆదివారం గద్వాల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ కు ఎంతమంది దరఖాస్తు చేసుకున్నారని, వారికిచ్చిన ఫామ్ లలో వివరాలను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ వద్ద సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు చేశారు. పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకొని వినియోగించుకోని వారి వివరాలను, ఎంతమంది వినియోగించుకున్నారో వివరాలను సంబంధిత రిజిస్టర్లో నిబంధనల ప్రకారం నమోదు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను దగ్గరుండి పరిశీలించారు.మునిసిపాలిటీలో - మిగతా3లో..



పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నా పత్రం విడుదల చేస్తున్న దృశ్యం

## పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన

**జిల్లా వ్యాప్తంగా 3,343 మంది హాజరు**

**నారాయణపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపడం లక్ష్యం షేర్ కృష్ణారెడ్డి అన్నారు. పదవ తరగతి విద్యార్థుల కోసం షేర్ కృష్ణారెడ్డి పారిజాత ఆధ్వర్యంలో నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్టుకు జిల్లా వ్యాప్తంగా విశేష స్పందన లభించింది. జిల్లాలోని ప్రతి మండల కేంద్రంతో పాటు, విద్యార్థుల సౌకర్యార్థం అదనంగా కొన్ని ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన అన్ని పరీక్ష కేంద్రాలలో కలిపి మొత్తం 3,343 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు తెలుగు, ఇంగ్లీష్ మాధ్యమాల్లో నిర్వహించిన ఈ పరీక్షలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షల్లో ఒత్తిడి లేకుండా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో దోహదపడతాయని నిర్వాహకులు షేర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2002 నుండి గత రెండు దశాబ్దాలుగా ఈ పరీక్షను - మిగతా3లో..



బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

## వైభవంగా బోనాల ఉత్సవాలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**

**జడ్చర్ల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు డా.చర్లకోల లక్ష్మారెడ్డి జడ్చర్ల మున్సిపల్ పరిధి నాగసాల గ్రామ సమీపంలోని మ్యాదర సంఘం, కుల దేవతా శ్రీ శ్రీ శ్రీ మల్లలమ్మ ( మల్లీశ్వరి ) అమ్మవారి దేవాలయంలో ఆదివారం అమ్మవారి కి బోనాల పండుగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల పట్టణ మ్యాదర సంఘం సభ్యులు అంగరంగ వైభవంగా ఉత్సవ ఏర్పాట్లు చేశారు. బోనాల ఉత్సవాలకు మాజీ మంత్రి వర్యులు లక్ష్మారెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ అన్న ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో జడ్చర్ల మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ దోరేపల్లి లక్ష్మీ రవీందర్, మున్సిపల్ కౌన్సిలర్స్, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు, నోముల కృష్ణయ్య, అర్జున్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పాలమూరులో త్రిముఖ పోటీ?

- సీఎం సొంత జిల్లా కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్
- బిజెపి జాతీయ అధ్యక్షుడితో ఎన్నికల శంఖారావం పూరించిన బిజెపి
- రెండేళ్లలో కాంగ్రెస్ చేసిందేమీ లేదంటూ టిఆర్ఎస్ ప్రచారం
- మూడు ప్రధాన పార్టీల హోరాహోరీ
- రసవత్తరంగా కార్పొరేషన్ రాజకీయం



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ రాజకీయం రసవత్తరంగా మారుతున్నది. మూడు ప్రధాన అభ్యర్థులు మేయర్ పీఠం తమదేనంటూ ప్రచారంలో మరింత స్పీడ్ పెంచారు. వైపు అధికారపార్టీ తరఫున ఎమ్మెల్యే యెన్నం, ఇంఛార్జి మంత్రి దామోదర రాజనర్సింహతో పాటు ఇతర రాజకీయ ప్రముఖులు ప్రచారంలో పాల్గొంటూ కాంగ్రెసుకు మద్దతు పలకాలని కోరుతుండగా, బిఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వన్ మాన్ షో నిర్వహిస్తూ ప్రచారంలో తన దూకుడును ప్రదర్శిస్తున్నారు. మరోవైపు బిజెపి ఏకంగా తమ నూతన జాతీయ అధ్యక్షుడితో ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో విజయ సంకల్ప సమ్మేళనం నిర్వహించి కార్యకర్తల్లో జోష్ పెంచారు. ఇదిలా ఉండగా మూడు ప్రధాన పార్టీలు మేయర్ పీఠం తనదేనంటూ తమకు అనుకూలంగా గాలులు వీస్తున్నాయంటూ ప్రచారంలో దూసుకుపోతున్నారు.

**మేయర్ పీఠం ఎవరిదో..?**

నూతన కార్పొరేషన్ గా ఏర్పడ్డ మహబూబ్‌నగర్ పై పాగా వేయాలని మూడు ప్రధాన పార్టీలు తమకున్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నారు. అధికార పార్టీ 50 స్థానాల్లో విజయం సాధిస్తామంటూ అదే దిశలో ప్రచారాన్ని కొనసాగిస్తుండగా, మేయర్ పీఠం 9 అంటూ మరోవైపు బిజెపి, బిఆర్ఎస్ నేతలు పావులు కదుపుతున్నారు. ఏ పార్టీకి కూడా మ్యాజిక్ ఫిగర్ వచ్చే అవకాశం లేదంటూ పలువురు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. అధికార పార్టీకి మ్యాజిక్ ఫిగర్ వస్తే మేయర్ పీఠం చేజిక్కించుకోవడం సులభంగా అవుతుంది. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌లో మొత్తం 60 డివిజన్లో ఉండగా కాంగ్రెస్, బిఆర్ఎస్ మొత్తం అన్ని స్థానాల్లో పోటీ చేస్తుండగా బిజెపి 46 స్థానాల్లో, ఎంఐఎం 17 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. 58వ డివిజన్ లో బిఆర్ఎస్, బిజెపి లు తమ అభ్యర్థులను నిలబెట్టకపోవడంతో కాంగ్రెస్ అభ్యర్థి రమాదేవిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించనున్నారు.

**పొత్తు ఉండాల్సిందేనా..?**

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో మొత్తం 60 డివిజన్లు ఉండగా 31 డివిజన్లలో గెలుపొందిన పార్టీ మేయర్ పీఠం దక్కించుకోనున్నది. ప్రధాన అధికార పార్టీ కాంగ్రెస్‌లో సీటు దక్కని వారు కొంతమంది ఇండిపెండెంట్‌గా బిఆర్ఎస్‌లోను ఐదారు స్థానాల్లో అదే పరిస్థితి నెలకొన్నది. కొన్నిస్థానాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులకంటే వీరికే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఏదైనా పార్టీ పూర్తి మెజారిటీ సాధిస్తుందా? ఎన్నికల ఫలితాల తర్వాత పార్టీల మధ్య పొత్తులు అవసరమవుతాయా? అన్న చర్చ పాలమూరులో పెద్ద ఎత్తున జరుగుతోంది. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్.. ఎవరికివారే మేయర్ పీఠం కైవసం చేసుకుంటామని ప్రకటనలు చేస్తున్నాయి. అయితే ఫలితాలు వెల్లడైన తర్వాత.. అప్పటి పరిస్థితులకు అనుగుణంగా పొత్తులు పెట్టుకోవటానికి లోపాయికారీగా చర్చలు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున గుసగుసలు వినిపిస్తున్నాయి. రెండు జాతీయ పార్టీలు కలిసే అవకాశం లేనందున, మ్యాజిక్ ఫిగర్ రాక పోతే కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో పొత్తు పెట్టుకునే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతున్నది. బిజెపి బిఆర్ఎస్ లు రెండు పార్టీలు కలిసి మ్యాజిక్ ఫిగర్ స్థానాల్లో గెలుపొందితే రెండు పార్టీలు కలిసి మేయర్ డిప్యూటీ మేయర్ పీఠాన్ని చేతికొచ్చే అవకాశం కూడా లేకపోలేదు అనే చర్చ జరుగుతున్నది. ప్రచారం నేటి సాయంత్రంతో ముగియనుండగా ఈనెల 11న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జరగనున్నాయి. ఈనెల 13న అభ్యర్థుల భవితవ్యం తేలనున్నది. అభ్యర్థుల పార్టీల జయాపజయాలు తెలియాలంటే 13 వరకు వేచి చూడాల్సిందే.

## నేటి సాయంత్రం 5 తర్వాత ప్రచారం బంద్

**ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**శాంతియుతంగా ఎన్నికలు జరగాలి**

**మహబూబ్ నగర్ ఎస్పీ డి. జానకి**



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 5.00 గంటలతో పూర్తిగా ముగుస్తుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఎన్నికల ప్రచార నిమిత్తం బయటి ప్రాంతాల నుంచి వచ్చిన రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రచార సిబ్బంది ఇతరులు అందరూ తప్పనిసరిగా సాయంత్రం 5.00 గంటల లోపు తమ తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని స్పష్టం చేశారు. నిర్దేశిత సమయం అనంతరం జిల్లాలో రోడ్లపై ప్రచారం చేయడం సభలు, ర్యాలీలు, నినాదాలు వాహనాల ద్వారా ప్రచారం గుంపులుగా సంచరించడం వంటి చర్యలు చేపట్టినట్లయితే ఎన్నికల ప్రవర్తన నియమావళి, సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రచారం ముగిసిన తరువాత కూడా నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్రచారం కొనసాగించినట్లయితే సంబంధిత వ్యక్తులు చట్టపరమైన శిక్షలకు లోనవ్వాల్సి ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలు రాజకీయ పార్టీలు శాంతియుత, న్యాయసమ్మత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని కోరారు.



## పోలింగ్ సందర్భంగా ప్రచార కార్యక్రమాలపై నిషేధం

**నారాయణ పేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** పోలింగ్, కౌంటింగ్ సందర్భంగా మద్యం, కల్లు దుకాణాలు మూసివేత మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పురస్కరించుకుని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నియమావళిని ఖచ్చితంగా అమలు చేయనున్నట్లు జిల్లాఎన్నికల అధికారి,కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న పట్టణాలలో ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి ప్రచార కార్యక్రమాలపై నిషేధం అమలులోకి వస్తుందని, ఎన్నికలు ముగిసేంత వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్ సమయంలో సంబంధిత పట్టణాలలో ఎవరు కూడా బహిరంగ ఎన్నికల ప్రచారం నిర్వహించరాదని తెలిపారు. ఈ నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయడానికి ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ, ఎంసిసి బృందాలు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నిరంతర నిఘా కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ దృష్ట్యా ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5.00 గంటల నుండి 11వ తేదీ పోలింగ్ ముగిసేంత వరకు జిల్లాలోని మద్యం దుకాణాలు, కల్లు షాపులను మూసివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన కూడా మద్యం, కల్లు దుకాణాలు మూసివేయాలని, కౌంటింగ్ పూర్తయ్యేంత వరకు డ్రై డే అమలులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు.



కలెక్టర్ సిక్తా పట్నాయక్

## అవకాశమివ్వండి ఆత్మకూరు రూపురేఖలు మారుస్తా

**ఆత్మకూర్ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి తనకు ఒకసారి అవకాశం కల్పిస్తే ఆత్మకూరు రూపురేఖలు మారుస్తానని రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజు మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని 10 వార్డులలో మంత్రి వాకిడి శ్రీహరి కల్లే తిరుగుతూ ఓటర్లను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిందిగా కీర్తించారు. అనంతరం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆత్మకూర్ పట్టణానికి ఇప్పటికే దాదాపు 175 కోట్ల నిధులు వెచ్చించి అభివృద్ధి పనులు నిరాకాటంగా కొనసాగిస్తున్నామని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా మూడు ముక్కలైన ఆత్మకూరు పట్టణానికి పూర్వవైభవం తెచ్చేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు. మండలంలోని కృష్ణా నదిపై 123 కోట్ల నిధులు వెచ్చించి కొత్త బ్రినిర్మానానికి శంకుస్థాపన చేయడమే కాకుండా పనులు యుద్ధ ప్రాతిపదికన కొనసాగుతున్నాయని అంతేకాకుండా ఇప్పటికే ఆత్మకూర్ అమరచింత పట్టణ మున్సిపాలిటీలకు 15 కోట్ల నిధుల చొప్పున వెచ్చించి అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే అభివృద్ధి నిరాఘాతంగా కొనసాగుతుందని విషయాన్ని ఓటర్లు గుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తుందని గత పాలకుల నిరక్ష్యం మూలంగా మక్తల్ నియోజకవర్గంలో అమర్ చింత ఆత్మకూర్ పట్టణాలకు తీరని అన్యాయం జరిగిందని ఆత్మకూర్ పట్టణ చిరకాల కోరికను సైతం నెరవేర్చేందుకు తాను ఇప్పటికే ముమ్మరంగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని త్వరలో పట్టణ ప్రజల కోరిక నెరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయని అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అనవసరమైన రాద్ధాంతాలు నిర్వహిస్తూ అభివృద్ధికి అడ్డంకిగా మారిన విషయాన్ని ఓటర్లు గుర్తించాలని ఆయన ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీ పట్టణంలో 10 వార్డుల్లో కలియ తిరుగుతున్న విషయాన్ని ఆత్మకూరు పోలీసులు గుర్తించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆత్మకూర్ సిఐ శివకుమార్ నేతృతంలో బందోబస్తు నిర్వహించారు. మంత్రి వెంబడి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మొత్తం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు తులసిరాజు యాదవ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మొగిలి గంగాధర్ గౌడ్ ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తో పాటుగా 10 వాటిలకు పోటీ చేస్తున్న అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా ప్రజల ఉద్దేశించి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**50కి పైగా స్థానాల్లో గెలుపొందాలి**

**ప్రచారంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**యెన్నం లాంటి ఎమ్మెల్యే ఉండడం మన అదృష్టం**

**మారేపల్లి సురేందర్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** సమగ్ర అభివృద్ధితో పాటు స్థిరమైన పాలన, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలవ్వాలంటే కాంగ్రెస్ పార్టీకే ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కార్పొరేటర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఓటర్లను కోరారు. మహబూబ్‌నగర్ నగరంలోని వివిధ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు మారేపల్లి సురేందర్ రెడ్డి (డివిజన్-11), షబీనా బేగం (డివిజన్-28), అయేషా సిద్దిఖి (డివిజన్-29), లక్ష్మీ దేవి (డివిజన్-30), జి పద్మజ (డివిజన్ 31)లకు మద్దతుగా ఆయా డివిజన్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన మహబూబ్‌నగర్ మట్టి బిడ్డ అని, ఆయనకు ప్రజల కష్టనష్టాలు, బాధలు, కన్నీటి గోస అన్నీ తెలుసునని అన్నారు. అందుకే గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎదుర్కొన్న బాధలను దూరం చేస్తూ, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు, రేషన్ షాపుల్లో సన్నబియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ..500కే గ్యాస్ సిలిండర్ వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే, మహబూబ్‌నగర్ యువతకు ఉన్నత విద్యా అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐఐటీ కళాశాల, ఇంజనీరింగ్, లా కళాశాలలు వంటి ప్రతిష్టాత్మక విద్యాసంస్థలను మహబూబ్‌నగర్‌కు తీసుకువచ్చి, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 50 డివిజన్లకు పైగా స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కార్పొరేషన్ ను కానుకగా ఇద్దామని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి కోరారు. యెన్నం లాంటి ఎమ్మెల్యే ఉండడం అదృష్టం: ఎం.ఎస్.ఆర్‌యెన్నం శ్రీనివాసరెడ్డి లాంటి ఎమ్మెల్యే ఉండడం మహబూబ్నగర్ నియోజకవర్గ ప్రజల అదృష్టం అని పదకొండవ డివిజన్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. గత 10 ఏళ్లలో కనీసం పట్టణ ప్రజలకు స్వేచ్ఛ కూడా లేదని, ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి వచ్చాక ఏడవ గ్యారంటీ కూడా అమలు అవుతున్నందున పట్టణ ప్రజలు స్వేచ్ఛగా తమ వ్యాపారాలు చేసుకుంటున్నారని 11వ డివిజన్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి అన్నారు. 11వ వార్డు ఒక్కటే కాదు పట్టణంలోని 60 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పట్టణ అభివృద్ధికి బంగారు బాటలు వేయాలని కోరారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, చిత్రంలో 11వ డివిజన్ అభ్యర్థి మారేపల్లి సురేందర్ రెడ్డి

## కేంద్రం నిధులతో.. రాష్ట్రంలో ప్రచారం

**డబల్ ఇంజన్ సర్కారుతోనే అభివృద్ధి**

**కార్పొరేటర్‌గా లక్ష్మీ ప్రియ ఆంజనేయులును గెలిపించండి**

**మూడవ డివిజన్‌లో ప్రచారం చేపట్టిన మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** రేషన్ బియ్యం పేదలకు ఇండ్లు, పెన్షన్లు సిసి రోడ్లు లాంటి ఎన్నో పథకాలు కేంద్రం నిధులతో చేపడితే రాష్ట్ర ప్రభుత్వం తన ఖాతాలో వేసుకుంటూ ప్రచారం చేస్తుందని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మూడవ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి లక్ష్మీ ప్రియ డివిజన్‌లోని అప్పన్నపల్లి లో భారీగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణమ్మ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. కేంద్ర నిధులతో మున్సిపాలిటీ అభివృద్ధి చెందిందని, దానిని కాంగ్రెస్ పార్టీ తప్పుగా ప్రచారం చేసుకుంటోందని ధ్వజమెత్తారు. కేంద్రం నిధులతో రోడ్లు అద్భుతంగా అభివృద్ధి జరిగిందని, అప్పన్నపల్లి నుండి చించొలి రోడ్డును కలుపుతూ బైపాస్ రోడ్డు తేవడానికి తాను ప్రయత్నం చేశానని తెలిపారు. కాగా కాంగ్రెస్ పార్టీ అన్ని రకాలుగా ప్రజల్ని మోసం చేస్తోందని, బిఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 420 హామీలు చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం, మహిళలకు రూ. 2500, పెన్షన్ 4000 లాంటి ఏ ఒక్క -మిగతా4లో..



ప్రచారంలో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ, చిత్రంలో అభ్యర్థి లక్ష్మీ ప్రియ ఆంజనేయులు

## ఇంటింటికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

**మద్దూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్దూరు మున్సిపాలిటీ పరిధిలోని బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఓలు) అందరూ ఇంటింటికి వెళ్లి ఓటర్ స్లిప్పులను తప్పనిసరిగా రెండు రోజులలోపు పంపిణీ పూర్తి చేయాలని అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఎలక్షన్ అథారిటీ మద్దూరు మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్ ఆదేశించారు.



బిఎల్‌ఓలతో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సి. శ్రీకాంత్

ఈ సందర్భంగా మద్దూరు మున్సిపల్ కార్యాలయంలో బిఎల్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఎన్నికల విధులపై స్పష్టమైన సూచనలు, మార్గదర్శకాలను అందించినట్లు తెలిపారు. ప్రతి అర్హులైన ఓటర్‌కు స్లిప్పు అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు బిఎల్‌ఓల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

## అభివృద్ధికై హస్తానికి ఓటు వేయండి

**16వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థిగా ఆశీర్వదించండి**

**వనపర్తి రూరల్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** హస్తం గుర్తుకు ఓటు వేసి వార్డు అభివృద్ధి పథంలో నడుద్దామని 16వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల ప్రతిభ జగదీష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం 16వ వార్డులో ఇంటింటికి తిరిగి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిందని, కౌన్సిలర్‌గా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అండతో వార్డు ప్రజలందరి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



పచారం నిర్వహిస్తున్న 16వ వార్డు అభ్యర్థి ప్రతిభ జగదీష్

సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి సరఫరా, పరిశుభ్రత వంటి అంశాలను బాధ్యతగా తీసుకుని నెవేరుస్తానన్నారు. ఎన్నికల ప్రచారంలో కాంగ్రె స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పద్మావతిని అభినందించిన వీసీ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** భారతదేశ రాజధాని ఢిల్లీ గణతంత్ర దినోత్సవ పేరేడ్ వేడుకలలో పాలమూరు విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ విభాగం నుంచి పాల్గొని అద్భుత ప్రదర్శన చేసిన సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాలకు చెందిన బీకాం తృతీయ సంవత్సరం పి.పద్మావతిని ప్రతేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జిఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ పాలమూరు విశ్వవిద్యాలయం సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ విద్యార్థిని పి.పద్మావతి బీకాం ఫైనల్ ఇయర్ ఢిల్లీలో జరిగినటువంటి గణతంత్ర దినోత్సవ



పద్మావతిని అభినందిస్తున్న విసి

వేడుకలలో మంచి ప్రదర్శన చేయడము పాలమూరు విశ్వవిద్యాలయానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చింది అన్నారు. విద్యార్థులు ఎన్ఎస్ఎస్ లో చేరి చాలా క్రమశిక్షణతో పాల్గొని సమాజ సేవ చేయడంలో ముందుండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొ॥ పి రమేష్ బాబు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాలమూరు విశ్వవిద్యాలయం డా.కె.ప్రవీణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఆఫీసర్ ఏ. పుష్ప సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కాలేజ్ మహబూబ్ నగర్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బిజెపిలకు ఓటు వేయడం వృథా

**వనపర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ బిజెపిలకు ఓటు వేస్తే వృధా అవుతుందని, అధికార కాంగ్రెస్ ప్రజలు ఓటేసి అభివృద్ధికి సహకరించాలని సిపిఐ వనపర్తి నియోజకవర్గ కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. సిపిఐ ఆధ్వర్యంలో ఐదో వార్డ్ అభ్యర్థి బాపనపల్లి వెంకటేష్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేసి మాట్లాడారు.



ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెంకటేష్

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మెగారెడ్డి గెలిచారని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే కౌన్సిలర్లు నిధులు తెచ్చి వార్డులను అభివృద్ధి చేస్తారన్నారు. వనపర్తి మున్సిపల్ లో కాంగ్రెస్ గెలిపిస్తే కౌన్సిలర్లను సీఎం దగ్గరికి తీసుకెళ్లి పట్టణ అభివృద్ధికి రూ.400 కోట్లు ఇస్తామని ఎమ్మెల్యే ప్రకటించారని గుర్తు చేశారు. చాలా వార్డుల్లో సీసీ రోడ్లు మురికి కాలువలు లేవని, కొన్నిచోట్ల మంచినీటి ఇబ్బంది కూడా ఉందన్నారు. టిఆర్ఎస్, బిజెపిలు రాష్ట్రంలో అధికారంలో లేవని వారికి వేస్తే మన విలువైన ఓటు వృధా అవుతుందన్నారు. 33 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఐ నేతలు శ్రీనివాసులు, చిన్న కురుమన్న, శేఖర్, ఎర్ర కురుమన్న, వంశీ, రాంబాబు, రాజు తదితరులు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మండల నాయకులు

**నవాబుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరిగే కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నవాబుపేట మండల కాంగ్రెస్ నాయకులు మహబూబ్నగర్ కేంద్రంలో కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా డివిజన్ గెలుపు కోసం కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డితో పాటు ఆదివారం ప్రచారంలో పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఇంచార్జ్ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, జిల్లా మాజీ అధికార ప్రతినిధి దుష్యంత్ సూచన మేరకు మహబూ



ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

బ్‌నగర్ తరపున ఇంచార్జిలుగా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను నియమించిన సందర్భంగా డివిజన్ అభ్యర్థి శ్రీ పూజిత 37 వ డివిజన్ అభ్యర్థి నేహశ్రీతో కలిసి వార్డులో తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు నీరటి రామచంద్రయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్, యువజన అధ్యక్షులు నీలకంఠం, గురుకుంట రవీందర్ రెడ్డి ఖాజా మైనుద్దీన్, ఏంసి డైరెక్టర్ శివకుమార్, కాంగ్రెస్ నాయకులు దేపల్లి వెంకటేష్ గౌడ్, బంక వెంకటయ్య, అంజన్ కుమార్, కోట్ల రాజేష్, ఆనంద్, కొల్లి నరసింహులు సిద్దోటం రమేష్, ప్రేమ్చంద్ మరికంటి నర్సింలు సిద్దు, గొల్ల రాజు, యాసీన్, నాగరాజు, ఎరుకలి రాము తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించడంలో ముందుంట

**దేవరకద్ర, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** దేవరకద్ర మున్సిపాలిటీలోని 11వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర అభ్యర్థిగా అరుణాచలం వనజ నవీన్ గెలుపు బాటవైపు దూసుకుపోతున్నారు. వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఉదయం, సాయంత్రం, రెండు పూటల వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్క ఓటర్‌ను కలుస్తున్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న స్వతంత్ర అభ్యర్థి అరుణాచలం వనజ

ఎన్నికల్లో గెలిపిస్తే వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వార్డును అభివృద్ధి పరచాలనే సంకల్పంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, సమస్యల పరిష్కారం కోసం తాను ఖుషి చేయానున్నట్లు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా అరుణాచలం వనజ నవీన్, ఉంగరం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సెకండ్లలో యూరియా ఖతం

**యూరియా యాప్ బుకింగ్‌తో తలలు పట్టుకుంటున్న రైతాంగం ఊపిరి పీల్చుకుంటున్న వ్యవసాయ అధికారులు**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు రైతులు అధిక మోతాదులో యూరియా వాడకం అరికట్టాలని యాప్ బుకింగ్ ద్వారా యూరియా అందిస్తున్నారు. కానీ యూరియా బుకింగ్ సెకండ్ల లో షాపుల్లో అయిపోయి నట్లు యాప్ లో చూపడంతో యూరియా కోసం రైతాంగం తలలు పట్టుకుంటున్నారు. యాప్ బుకింగ్ ద్వారా యూరియా సరఫరా తర్వాత మండల వ్యవసాయ అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు. కానీ రైతులు అందరికీ మొబైల్ లేకపోవడం, యాప్ బుకింగ్ చేసుకునే విధానం తెలియక అన్నమో రామచంద్ర వ్యవసాయానికి స్వస్తి పలకాలని రైతాంగం సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం లక్ష్యాన్ని ఎంచుకుంటే రైతాంగం పంట సాగు దిగుబడి అధికంగా రావాలని లక్ష్యంతో వ్యవసాయ సాగు చేస్తున్నారు. రైతులకు అనుగుణంగా ప్రభుత్వాలు కృషి చేయకపోవడంతో రైతులు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల పట్ల విరుచుకుపడుతున్నారు. రైతులు పంట దిగుబడి రావాలని మోతాదుకు మించి క్రిమిసంహారక, ఎరువుల వాడకం పట్ల త్వరితగతిన పంట చేతికందుతుందనీ, అధిక మొత్తంలో పంట దిగుబడి వస్తుందని ఎరువుల వాడకంలో నిమగ్నమయ్యారు. కానీ స్థానిక జిల్లా వ్యవసాయ అధికారులు రైతులను కట్టడి చేసే విధంగా యాప్ బుకింగ్ ద్వారా యూరియా సరఫరా కావడంతో ఎక్కువ మోతాదులో యూరియా వాడకం తగ్గుతుందని భావించి ప్రతిష్టాత్మకంగా యాప్‌పై రైతులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, యాప్ బుకింగ్ చేసుకునే సరికి యూరియా అయిపోతుందని తాము సాగు చేసుకున్న పంటల పరిస్థితి ఏంటని రైతులు లబోదిబోమంటున్నారు. ప్రభుత్వాలు, అధికారుల నియంత్రణతో తాము వ్యవసాయాలు చేయలేకపోతున్నామని, భవిష్యత్తులో ఇలా ఎరువులు అరకొరగా సరఫరా ఉంటే తాము వ్యవసాయం చేసేదాని కన్నా వదులుకోవడం మంచిదని రైతులు నిరుత్సాహపడుతున్నారు. ఈప్రభుత్వాలు, అధికారులు రైతుల పట్ల ఇలాంటి ఆంక్షలు విధించడం సరికాదని, సత్వరమే స్పందించి పాత విధానాన్ని తిరిగి ప్రారంభించాలని మండల రైతులు కోరుతున్నారు.

# ఆత్మకూరులో రాష్ట్ర నేతల సుడిగాలి ప్రచారం

**ఆత్మకూర్ ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో ఈ నెల 11న జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీసు చంద్రశేఖర్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు పట్టణంలో విస్తృతంగా సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా వార్డుల్లో కల్యాతిరుగుతూ తమన గెలిపిస్తే చేపట్టి పోయే అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఓటర్లను ఓట్లు వేయాలంటూ అభ్యర్థించారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో మటన్ కాలుస్తూ కాంగ్రెస్ పార్టీ రెండవ వార్డు అభ్యర్థి నల్లగొండ శ్రీనివాసులు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు అందాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగాళా లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధిని



మటన్ మార్కెట్ లో మటన్ కాలుస్తూ
ఓటు అభ్యర్థిస్తున్న అభ్యర్థి నలగొండ శ్రీనివాసులు



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి

చూసి ప్రపంచ దేశాలు సైతం ఆశ్చర్యపోతున్నాయని గల్లీ నుండి ఢిల్లీ వరకు ఒకే పార్టీ అధికారంలో కొనసాగిస్తేనే గ్రామాలు మరియు పట్టణాలు అభివృద్ధి చెందుతాయని విషయాన్ని ఓటర్లు గుర్తించాలని ఈ విజయాన్ని బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు ఓటర్లకు వివరించాలని ఆయన సూచించారు. అంతేకాకుండా పటిష్టమైన భద్రతతో దేశాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తున్న నరేంద్ర మోడీని చూసి ఓట్లు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఇదిలా ఉండగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆత్మకూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ రేచింతల సింగిల్ విండో అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి ఆ పార్టీ సీనియర్ నాయకులు మండల రామకృష్ణ తదితరులు పట్టణంలో విస్తృతంగా సుడిగాలి పరిటాల నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. ఆదివారం రోజు ఆత్మకూరులో మార్కెట్ కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ మరియు బిజెపి బీఆర్ఎస్ పార్టీలో విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో ఒక్కసారిగా ఆత్మకూర్ పట్టణం ఎన్నికల ప్రచారంతో హోరెత్తిపోయింది.

# స్థలాలు ఇవ్వడానికి ముందుకొచ్చిన దాతలు

**రాజకీయ గ్రహణంతో ముందుకు**

**సాగని గ్రామ మహిళా సమైఖ్య భవనాల నిర్మాణం**

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 9ప్రభాతవార్త :** మండలంలో గ్రామ మహిళా సమాఖ్య భవనాలు 19 మంజూరు కాగా, వాటిలో 10 గ్రామ మహిళా సమాఖ్య భవనాలకు భూమి పూజలు నిర్వహించారు. మిగిలిన 9 గ్రామ మహిళా సమాఖ్య భవనాల నిర్మాణం కోసం స్థలాలు లేక నిర్మాణ పనులు చేపట్ట లేకపోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఓ గ్రామంలో గ్రామ సర్పంచ్ 650 గజాల స్థలాన్ని ఉచితంగా ఇవ్వడానికి ముందుకు వచ్చి అట్టి స్థలాన్ని ,గ్రామపంచాయతీ పేరిట సొంత భూమిని రిజిస్ట్రేషన్ చేస్తానని ముందుకు వచ్చినప్పటికీ స్థానిక యువకులు మీరు ఇచ్చిన స్థలం అనువైనది కాదని, రోడ్డు వైపున ఉండాలని గ్రామంలో కొంతమంది అడ్డుకోవడంతో ఆ గ్రామంలో గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులకు ఆటంకం కలిగింది. మరో గ్రామంలో వారి ఇష్టానుసారంగా ఎంపిక చేయడంతో పాటు కొన్ని శాఖల అధికారులు అభ్యంతరాలు వెలిబుచ్చారు. పంచాయతీరాజ్ ఎఇ మహేష్ తిరస్కరించగా, తమ అనుమతులు లేకుండా పాఠశాల భవనంలో నిర్మాణం చేపట్టడం సరికాదని ఆ పాఠశాల హెచ్ఎం అడ్డుకోవడంతోపాటు స్థానిక మండల విద్యాధికారి చంద్రశేఖర్, ఎంపిడిఓ వరుణ్ తేజకు ఫిర్యాదు చేసినట్టు తెలిసింది. దీంతో పాఠశాల ఆవరణలో కాదు ఆ పరిసర ప్రాంతంలోనే గ్రామ మహిళా సమైక్య భవనం నిర్మించడం సరికాదని ఎంఈఓ, ఎంపీడీఓ నిరాకరించారు. అక్కడ కొంతమంది ఉత్సాహంతో నిర్మాణ పనులు చేపట్టాలని ఉత్సాహం చూపుతున్నప్పటికీ గ్రామస్తులు అంతా తిరస్కరిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన ఓ నాయకుడు తన స్థలాన్ని ఉచితంగా ఇస్తానని ముందుకు వచ్చినప్పటికీ , దానిని కొంతమంది అడ్డుకుంటున్నట్లు తెలిసింది. ఏదేమైనప్పటికీ గ్రామాలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఒక్కొక్క భవనానికి రూ.10 లక్షలు మంజూరు కావడంతో భవనం నిర్మించుకుంటే మన గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పాటు అంటుతుందని భావిస్తున్నప్పటికీ మరికొంతమంది తమకు అనుకూలమైన ప్రాంతంలో భవన నిర్మాణం చేపట్టాలని కొంతమంది అభ్యంతరాలు వ్యక్తం చేయడంతో భవన నిర్మాణ పనులు నిలిచిపోయే అవకాశాలు అధికంగా ఉన్నాయి. మండలంలో జరుగుతున్న ఆధిపత్య పోరు, అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించడంపై అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ దృష్టికి తీసుకెళ్లడానికి కొంత మంది సన్నద్ధమైనట్లు తెలుస్తోంది.

# నిరంతరం అందుబాటులో ఉండి సేవలందిస్తా

**తమ అమూల్యమైన ఓటు వేసి ఆదరించండి**

**27వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** వార్డు ప్రజలు ఆశీర్వదించి తనను కౌన్సిలర్‌గా మరో సారి గెలిపిస్తే అందుబాటులో ఉండి రెట్టింపు సేవలందిస్తానని 27వ వార్డు బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్ అన్నారు. ఆదివారం వనపర్తి పట్టణంలోని 27వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. కారు గుర్తుపై తమ అమూల్యమైన ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త ఆవుల రమేష్ దాదాపు 30 ఏళ్లుగా ఈ వార్డులో ఉంటూ ఒకసారి కౌన్సిలర్ గా ఉండి వార్డులో ఎన్నో అభివృద్ధి పనులు చేశారని అన్నారు. ఈ ఒక్కసారి తనను గెలిపిస్తే వార్డులో ఉన్న సమస్యలను అన్నింటిని పూర్తిచేసి అభివృద్ధి కి కృషి చేస్తానని తెలిపారు. తన భర్త ఆవుల రమేష్ సహకారంతో



పచారం నిర్వహిస్తున్న అభ్యర్థి ఆవుల శ్రీలత రమేష్

ప్రభుత్వం నుంచి వార్డులోని పేదలకు అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన పేదలందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు. వార్డులోని ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీరాముని జీవితం మానవాళికి ఆదర్శనీయం

**చిన్న చింతకుంట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** సంస్కృతి, సాంప్రదాయాలతో పాటు సన్మార్గాన్ని నేర్పిన రామాయణ ,భాగవతాలపై చిన్నతనం నుంచే పట్టు సాధించాలని విశ్వహిందూ పరిషత్ సత్సంగ్ ప్రముఖ్ రాచాల జనార్ధన్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని విక్టరీ కాన్సెప్ట్ స్కూల్‌లో విశ్వహిందూ పరిషత్, బాల సంస్కార్ ఆధ్వర్యంలో మూడో తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రామాయణం, మహాభారతంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించడంతో పాటు హిందూ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. శ్రీరాముడి యొక్క



విజేతలకు బహుమతులు అందజేసిన విహెచ్‌పి నేతలు

జీవితం ఈ మానవాళికి ఎంతో ఆదర్శనీయమన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల మాటకు విలువనిస్తూ వారిని ఎలాంటి కష్టాలు రాకుండా ధర్మం కోసం జీవిస్తూ గొప్ప స్థాయికి ఎదగాలని మార్గ నిర్దేశం చేశారు. ఈ పోటీలో ఆయా పాఠశాల లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు ప్రతిభ చాటారు. వీరికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు సి.శివయ్య, ఆర్ఎస్ఎస్ భౌద్ధిక్ సి.శంకరయ్య, బజరంగ్ దళ్ జిల్లా గోరక్ష సంయోజక్ సందీప్ నాయుడు, అడ్వకేట్ సుదర్శన్ గౌడ్, పూజారి శ్రీనివాస్, గుండ్లకుంట బొజ్జన్న, మునెప్ప, వాకిటి మధు, బజరంగ్‌దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివ స్వాములు సేవలో సత్యసాయి సేవ సమితి



శివస్వాములకు మందులు అందజేస్తున్న దృశ్యం

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మహాశివ రాత్రి సందర్భంగా శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా వెళ్తున్న వేలాదిమంది భక్తులకు వైద్య సేవలతో పాటు అల్పాహారం అందిస్తున్నట్లు మహబూబ్‌నగర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణంలోని భూత్పూర్ రోడ్డులో నాగేంద్రనగర్ కాలనీ వద్ద సేవా సమితి సభ్యులు ప్రతిరోజు ఉదయం సాయంత్రం శివ స్వాములతో పాటు భక్తులకు మందులు, అల్పాహారం పంపిణీ చేస్తున్నారు. ఈనెల 10వరకు సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**18వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పిడి జయానందం ఇంటి ప్రచారం**



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

**వనపర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణంలోని 18 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి. పిడి జయానందం, కార్యకర్తలు, నాయకులు అభిమానులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. నిత్యం ప్రజల మధ్యలోనే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని..ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి పని చేస్తానని హామీ ఇచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి. ఓటర్లను అభ్యర్థించారు.

## మునప్ప జాతరలో అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్-భవాని దంపతులు వారి కూదురు, కుమారుడు

**భూత్పూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలసిన మహిమాన్విత శ్రీశ్రీశ్రీ మునిరంగస్వామి వారిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి ఆరంభమయ్యాయి. ఉత్సవాలు మరో నాలుగు రోజుల పాటు జరుగనున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు ప్రతీ ఏటా బీఆర్ఎస్ సీనియర్ నేత టి మురళిధర్‌గౌడ్(టీఎంగౌడ్)-భవాని దంపతులు రెండు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఆనవాయితీగా ఆదివారం అన్నదాన కార్యక్రమానికి టీఎంగౌడ్-భవాని దంపతులు ఆది, సోమవారాలు రెండు రోజుల పాటు అన్నదానం నిర్వహిస్తున్నారు. జాతరకు తరలివస్తున్న అశేషజనానికి వీరు గత ఏడేళ్లుగా అన్నదానం నిర్వహించి ఆదుకుంటూ, భక్తుల క్షద్బాధను తీరుస్తున్నారు. వీరి ఉదార స్వభావాన్ని పలువురు ప్రశంసిస్తున్నారు. తొలిరోజు అన్నదాన కార్యక్రమంలో టి మురళిధర్‌గౌడ్ ఆయన సతీమణి భవాని, కూతురు శ్రావణి, కుమారుడు రోహిత్‌లతో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్, సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్, సత్తూర్ సురేష్‌గౌడ్, సత్తూర్ అశోక్‌గౌడ్, సత్తూర్ తిరుపతయ్యగౌడ్, సత్తూర్ రాకేష్‌గౌడ్, గడ్డం రాములు, ఎండి ఆహ్మద్, ఎండి యాసిన్, శ్రీనివాసులు, వడ్లబ్రహ్మయ్య, వడ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మూడవ తరగతి పునాది అభ్యసనపై పరిశీలన

**నేటి నుంచి జిల్లాలో రాష్ట్రస్థాయి బృందాల పర్యటన**

**ఉప్పునుంతల ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** జిల్లాలో పునాది అభ్యాస అధ్యయనం కార్యక్రమాల అమలును పరిశీలించేందుకు రాష్ట్ర స్థాయి బృందాలు నేటి నాగర్‌కర్నూల్ జిల్లాను సందర్శించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. తెలంగాణ ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఈ పరిశీలన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ముఖ్యంగా మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎస్ కార్యక్రమాల సన్నద్ధత, మాక్ టెస్టులు, ఐటమ్ బ్యాంక్ సాధనలను రాష్ట్ర బృందాలు పరిశీలించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ అన్ని పాఠశాలలలో ఎఫ్ఎల్ఎస్ ఐటమ్ బ్యాంక్ సాధనతో పాటు విద్యార్థులకు నమూనా పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించి, వారి ప్రగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. అలాగే పాఠశాల పరిశీలన ఫార్మాట్ ప్రకారం అవసరమైన అన్ని రికార్డులు, నివేదికలు సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి బృందాలు నేరుగా తరగతి గదులను సందర్శించి బోధనా-అభ్యసన ప్రక్రియలను క్షేత్ర స్థాయిలో పరిశీలించనున్నందున, తరగతి బోధన సక్రమంగా జరిగేలా అన్ని పాఠశాలలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పేర్కొన్నారు. మండల విద్యాశాఖాధికారులు తమ పరిధిలోని పాఠశాలలను అప్రమత్తం చేస్తూ, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారితో సమన్వయం చేసుకుని ఈ సందర్శన విజయవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సందర్శన అనంతరం వచ్చిన నివేదికలను ఈ నెల 13లోగా రాష్ట్ర కార్యాలయానికి పంపాల్సి ఉంటుందని, అందువల్ల ఎలాంటి జాప్యం లేకుండా అన్ని స్థాయిల అధికారులు, ప్రధానోపాధ్యాయులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని జిల్లా విద్యాశాఖ అధికారి స్పష్టం చేశారు.

## అక్రిడిటేషన్ కార్డుల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ బి.యం.సంతోష్**



**గద్వాల ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు అర్హులైన జర్నలిస్టుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్, కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో అక్రిడిటేషన్ మాడ్యూల్ వెబ్ సైట్ ప్రారంభించడం జరిగిందని, 2026.28 సంవత్సరానికి గాను అక్రిడిటేషన్ కార్డుల జారీ కొరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న అక్రిడిటేషన్ కార్డుల గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనుందని, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు నూతన అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. మీడియా యాజమాన్యాలు జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కొరకు తమ ప్రతినిధుల పేర్లను జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయానికి పంపించాలని, అట్టి జాబితాలో ఉన్న అభ్యర్థులు ఈ నెల 9వ తేదీ నుండి వెబ్ సైట్ ద్వారా దరఖాస్తులను సమర్పించవచ్చని తెలిపారు.

## పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** 1985, 88 సంవత్సరం లో అచ్చంపేట పట్టణంలో పది నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మైసిగండి లో ఘనంగా జరుపుకున్నారు. ఆత్మీయ సమ్మేళనానికి 1985 సంవత్సరంలో అచ్చంపేటలో చదివిన విద్యార్థులు అందరూ దాదాపు 40 సంవత్సరాల తర్వాత హాజరై తమ అనుభవాలను తమ యొక్క వివరాలను నివేదించడం జరిగింది. కార్యక్రమంలో ఈ గ్రూపు సంబంధించిన విద్యార్థులు నాగర్ కర్నూల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అదే విధంగా హెచ్ఎంటీవీ శ్రీను, సత్యలక్ష్మి థియేటర్ ప్రొప్రైటర్ కిషోర్ కుమార్, ఆ సంవత్సరానికి సంబంధించి అచ్చంపేటలో చదివిన దాదాపు 70 మంది ఆత్మీయ మిత్రులు కలుసుకొని పాత రోజులు జ్ఞాపకం చేసుకుంటూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంలో ప్రముఖ పాత్ర వహించిన కృష్ణ , పాండు , రాంప్రసాద్, బడంగ్ పేట శ్రీను , పురుషోత్తం , పూర్వ విద్యార్థులు ఈ ఆత్మీయ సమ్మేళన సందర్భంగా ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తూ ఈ సమావేశంలో రెండు సంవత్సరాలకు ఒక్కసారి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకోవాలని మిత్రులు నిర్ణయించుకున్నారు. అదేవిధంగా తమతో పాటు చదువుకున్న స్నేహితులు ఎవరైనా ఇబ్బంది పరిస్థితిలో ఉంటే తగు డబ్బును జమజేసి వారికి ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో రూప్ల నాయక్, ప్రకాష్ గుప్తా, ఆత్మీయ మిత్రులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**మీ ఇంటి ఆడపడుచునై వచ్చాను ఆశీర్వదించండి**

**21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధనలక్ష్మి శేఖర్**

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** కౌన్సిలర్‌గా గెలుపొందాక అభివృద్ధే ధ్యేయంగా ప్రజల కోసం పని చేస్తానని, అభివృద్ధి చేసే వారికే పట్టం కట్టాలని 21వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధనలక్ష్మి శేఖర్ అన్నారు. ఆదివారం వార్డులోని పలు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ప్రజాసేవ చేస్తున్నానని వార్డు కౌన్సిలర్ గా ఒక్కసారి అవకాశం ఇస్తే వార్డుకు ప్రత్యేక నిధులు తెప్పించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులోని నిరుపేద ప్రజలకు ప్రభుత్వం తరఫునుంచి అందాల్సిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అమలవుతున్న అన్ని సంక్షేమ పథకాలు, అలాగే వార్డులోని డ్రైనేజీలు, సిసి రోడ్లు, హైమాస్ట్ లైట్లు, మరుగుదొడ్లు , వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు ,ఒంటరి మహిళ పెన్షన్లు ,వికలాంగుల పెన్షన్లు వంటి పలు అభివృద్ధి పనులు పథకాలు అందేలా కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఒకే ఒక్క అవకాశం ఇచ్చి మీరు హక్కున చేర్చుకుంటే మీ ఇంటి ఆడపడుచునయి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డులోని ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వార్డులో ప్రచారం చేస్తున్న ధనలక్ష్మి శేఖర్

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆధ్య మొదటి స్థానం

**నర్వ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** శిహాన్ జాఫర్ ఖాద్రి మెమోరియల్ సహకారంతో మక్తల్ నియోజకవర్గ కేంద్రం లోని వెంకటేశ్వర గార్డెన్‌లో నిర్వహించిన 25వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ 2026 లో నారాయణ పేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామానికి చెందిన మల్లన్ కోడ్ ఆధ్య కరాటేలోని కటా విభాగంలో మొదటి స్థానం సాధించింది. రాయికోడ్ గ్రామానికి చెందిన ఆధ్య మక్తల్‌లోని శ్రీ చైతన్య స్కూల్ లో 2వ తరగతి చదువుతోంది. ఆధ్య ప్రారంభం నుండే కరాటేపై ఆసక్తిని పెంచుకున్నది. మక్తల్ లో మాస్టర్ సలీం దగ్గర, శ్రీ చైతన్య పాఠశాలలో తగిన శిక్షణ పొందింది. ఇంతకుముందు కూడా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని కర్నూలు జిల్లా కేంద్రంలో నిర్వహించిన సౌత్ ఇండియా లెవెల్ పోటీలలో కటా కరాటే విభాగంలో ఆధ్య మొదటి స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకున్నది. ఆదివారం మక్తల్ లో నిర్వహించిన 25వ జాతీయ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మొదటి స్థానంలో నిలిచింది. కరాటేలో మొదటి స్థానం సాధించిన ఆధ్యను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తోటి విద్యార్థిని విద్యార్థులు ప్రశంసించారు.




మొదటి స్థానంలో నిలిచిన ఆధ్య

## గద్వాల మున్సిపల్ ఎన్నికల పోస్టల్ బ్యాలెట్

**గద్వాల ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి ఆదివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనుటకు అవకాశం కల్పించడం జరిగినదన్నారు కలెక్టరేట్ అధికారులు సమాచారం తెలిపారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీల వారీగా గద్వాలలో 290, అలంపూర్,33ఐజ , 63 వడ్డేపల్లి, 22 మొత్తం నాలుగు మున్సిపాలిటీలలో 408 మంది ఉద్యోగులు తమ కోటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవడం జరిగిందనీ తెలిపారు.

## భూత్పూర్‌లో పోటెత్తిన ప్రచారాలు

**-నాల్గొవార్డులో కాంగ్రెస్ అభ్యర్థి తరపున లిక్కి నవీన్‌గౌడ్ విస్తృత ప్రచారం**

**భూత్పూర్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త :** ఓ వైపు అధికార పార్టీ కాంగ్రెస్, మరో వైపు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇంకోవైపు భారతీయ జనతా పార్టీ(బీజేపీ)ల ప్రచారం పోటాపోటీగా సాగిస్తున్నారు. మున్సి పల్ ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం ఐదింటికి తెరపడనుం డడంతో ఆయా పార్టీల అభ్యర్థుల పోటీపోటీ ప్రచారాలతో ఆయా అభ్య ర్థులు, పారీల నాయకులు భూత్పూర్ పురవీధుల్లో పోటెత్తారు. తమను గెలిపిస్తే వార్డులో అభివృద్ధి పనులు చేపడతామని ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. ఆదివారం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ నాల్గొవార్డు కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం సాయిప్రసాద్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొంటూ నవీన్‌గౌడ్ ఇంటంటి ప్రచారం సాగించారు. ఆయా వార్డులలో రోడ్‌షోలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ చేపట్టని అభివృద్ధి పనులు, పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ చేపట్టిందని పేర్కొన్నారు. ప్రచారంలో పార్టీ అభ్యర్థి గడ్డం సాయిప్రసాద్‌తో పాటు కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మొల్గర నర్సింహులుతో పాటు పార్టీ నాయకులు బోరింగ్ నర్సింహులు, గడ్డం ఎల్లప్ప, గడ్డం యాదయ్య(జగన్), నర్సింహ్మా ఇతర నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



నాల్గొవార్డులో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం సాయిప్రసాద్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న లిక్కి నవీన్‌గౌడ్

# చీరకు చికెన్‌కు ఓటును అమ్ముకోవద్దు

**డబ్బులు పంచే వ్యక్తి కావాలా, పనిచేసే వ్యక్తి కావాలా, ఆలోచించి ఓటు వేయండి**

**గద్వాల ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** ఎన్నికలు అనగానే మందు, విందు, చీరలు, చికెన్, డబ్బు కాకుండా ప్రజా సేవ, ప్రజల పక్షాన ప్రశ్నించే తత్వం, నిరంతరం ప్రజల సమస్యలపై, వార్డు అభివృద్ధిపై పని చేసే వ్యక్తి కూడా చాలా ముఖ్యం అని ఆలోచించి ఓటు వేసే అవసరం ఎంతైనా ఉందని 30వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి అడ్వకేట్ రమేష్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులో సుంకులమ్మ మెట్టు, రాతిబూరుజు, అశోక్ నగర్ తదితర ప్రాంతాలలో ఎర్రజెండాలు పట్టుకుని, కళాజాత డప్పుల చప్పుల్ల మధ్యలో ఓటర్ల మనస్సును ఆకట్టుకునే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. వార్డులోనీ పలు వీధులలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డులో డబ్బున్న డాక్టర్లు, యాక్టర్లు ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని, చీరలు, చికెన్ , మద్యం ఇస్తూ ఓటర్లను ఆలోచనను దెబ్బకొడుతున్నారని, ఎన్నిరకాలుగా ప్రలోబలు పెట్టిన ఎర్రజెండా గెలుపును ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. వార్డులోనీ ఓటర్లు మంచి చెడును, గమనించాలని, ప్రజాస్వామ్యానికి విలువ ఇవ్వాలని, కౌన్సిలర్ పదవికి పోటీ చేసిన అభ్యర్థులలో నిస్వార్థంగా పనిచేసే వ్యక్తిని, విద్యావంతున్నీ ఎంపిక చేసుకుని ఓటువేయాలని, తాను గెలిచిన, ఓడినా వార్డు అభివృద్ధి కోసం ప్రజల పక్షాన ఉంటానని, ప్రజల సంక్షేమమే నా లక్ష్యం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు చాల ప్రాధాన్యత ఉన్నదని, ఆ ఓటును నోటుకు బలిచేయవద్దనీ అన్నారు. పల్లెలు, పట్టణాలు అభివృద్ధి జరగాలంటే మనం వేసే ఓటు పైనే ఆధారపడి వుంటుందని, ఓటు వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ నెల 11న జరగబోయే పోలింగ్ లో ఎర్రజెండా సిపిఐ పార్టీ గుర్తు కంకి కొడవలి కి ఓటు వేసి వేయించి గెలిపించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో కళాజాత బృందం, సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు కృష్ణ, రంగన్న, వెంకట్రాములు, విజయ్, నవీన్, నరసింహ్, నారాయణ, రాము, తదితరులు పాల్గొన్నారు.



ఆట పాటతో సాగుతున్న సిపిఐ కళాజాతా బృందం

# పేట మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపిదే

**నారాయణపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా కేంద్రంలోని బిజెపి నాయకులు రతంగ్‌పాండు రెడ్డి ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న సేడం మాజీ ఎమ్మెల్యే రాజ్ కుమార్ పటేల్, బిజెపి సీనియర్ నాయకులు నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, రఘువీర్ యాదవ్‌లు మాట్లాడుతూ నారాయణపేటలో ఎన్నో రోజులుగా అభివృద్ధి నోచుకోని విధంగా వుంది ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నానన్నారు. ప్రధాన వీధుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. నారాయణపేట జిల్లాను తొలగించేందుకు కాంగ్రెస్ కుట్ర పన్నుతున్నారని బిజెపి గెలిస్తే తప్ప జిల్లాను మళ్ళీ ఏ పార్టీ కూడా తీసే సత్తా లేదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ వైద్యశాలను తిరిగి పట్టణంలోకి తీసుకువచ్చే బాధ్యత బిజెపితోనే సాధ్యమని యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల భద్రత, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. తాను ప్రజల్లో ఒకరిగా పనిచేస్తానని, ప్రజల నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ వమ్ము చేయమని తెలిపారు. ఈ నెల 11న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రచారంలో దూసుకుపోతున్నారు. వార్డు పరిధిలోని కాలనీల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నారు. గతంలో కౌన్సిలర్‌గా పనిచేసిన సమయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందించిన సేవలే తనకు బలంగా మారాయని పేర్కొన్నారు. "తాగునీరు, రహదారులు, కాలువలు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి కృషి చేసిన తాను, ఈసారి మరింత సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజల ఆశీర్వాదం కోరుతున్నట్లు తెలిపారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో వార్డు అభివృద్ధిని మరింత వేగవంతం చేస్తానని హామీ ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ వార్డు అభివృద్ధి ప్రణాళికలను వివరించడంతో పాటు ప్రజల సూచనలు స్వీకరిస్తున్నారు. గత ఐదేళ్లుగా కొనసాగుతున్న ప్రజాసేవను మరింత బలపరచడానికి ఈ ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. "వార్డు పరిధిలోని పలు కాలనీల ప్రజలు గతంలో చేసిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకుంటూ ఈసారి కూడా బీజేపీ విజయం ఖాయమని స్థానికులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం బీజేపీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తుండగా, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఎన్నికల నేపథ్యంలో వార్డులో రాజకీయ వాతావరణం హీటెక్కగా, ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఈసారి మున్సిపల్ చైర్మన్ పీఠం బిజెపిది అని వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

# రావుల వెంట కదం తొక్కిన బిఆర్ఎస్ శ్రేణులు...!!

**అడుగడుగునా రావులకు అపూర్వ స్పందన**

**రావుల ఆత్మీయ పలకరింపుతో భావోద్వేగానికి గురైన**

**పలువురు పట్టణ ప్రముఖులతో రావుల మాట మంతి**

**బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు కూడగట్టిన రావుల**

**వనపర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 6,12,22,23, వార్డులలో పర్యటించి బిఆర్ఎస్ అభ్యర్థులు ఏర్వ అరుణ, కవితా నాయక్, శ్రీకర్ గౌడ్, అలేఖ్య, యాదమ్మల తరపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు తెలిపారు. ప్రజలు రావులకు అపూర్వస్వాగతం పలికి గత అనుభవాలను రావుల చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకున్నారు. మెట్టుపల్లి 6వ వార్డులోని ప్రజలు రావుల చంద్రశేఖరరెడ్డికి తమ గ్రామానికి చేసిన సేవలను గుర్తుచేసి భావోద్వేగానికి గురయ్యారు. రావుల చంద్రశేఖరరెడ్డి ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొన్నారు. నిరంజన్ రెడ్డి అభివృద్ధిని ఆదరించాలని రావుల చంద్రశేఖరరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మా హయాంలో మౌలిక వసతులు కల్పిస్తే శాశ్వత అభివృద్ధి పనులను నిరంజన్ రెడ్డి సాధించి పెట్టారని మరోసారి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే నేను నిరంజన్ రెడ్డి కలసి అభివృద్ధిని కొనసాగిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అలివి కాని, అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది మహిళలకు 2500, తులం బంగారం, ఆసరా పింఛన్లు రూ.4000, రైతులకు రైతు భరోసా రూ. 15000, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఎగ్గొటిందని విమర్శించారు. కెసిఆర్ సుపరిపాలన నిరంజనుడి ప్రజాపాలన కావాలంటే బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. రావుల వెంట నందిమల్ల అశోక్, పి.రమేష్ గౌడ్, ఎం.డి.గౌస్, ముద్దుసార్, బాలు నాయుడు, వేణు రెడ్డి తదితరులు ఉన్నారు.



బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ రావుల

# ఘనంగా శివ స్వాముల ఇరుముడి మహోత్సవం

**శ్రీరంగాపూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని ఆది బసవేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలోను, కంబాలపురంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం శివస్వాముల ఇరుముడి కార్యక్రమంలో భాగంగా ఆలయాలను వివిధ పువ్వులతో అలంకరించి ఎంతో వైభవంగా ముస్తాబు చేసి ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. శివ స్వాముల ఇరుముడి కార్యక్రమానికి వచ్చేసినటువంటి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరంగాపురం ఆది బసవేశ్వర స్వామి ఆలయంలో జరిగిన ఇరుముడి కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం పూల అలంకరణ , మహా మెట్ల పూజ, తెలుగు బారు నరసింహ అలివేల నిర్వహించడం జరిగింది. అనంతరం శివ స్వాములు ఇరుముడితో శ్రీశైలం వెళ్లడం జరిగింది. సేవకులకు ఆలయ కమిటీ వారు టీ షర్ట్స్ పంపిణీ స్వామివారి సేవ కార్యక్రమంలో పాల్గొనడానికి ముందుకు వచ్చిన భక్తులకు, స్వచ్ఛంద సేవకులకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక గుర్తింపుగా మొత్తం రూ.4 వేల విలువైన టీ షర్టులను అందజేయడం జరిగింది.



శివస్వాముల ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



శివస్వాములకు టీ షర్టులు అందజేస్తున్న దృశ్యం



బిక్ష చేస్తున్న శివస్వాములు

### పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

## సజావుగా నిర్వహించాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

వార్డుల వారీగా ఓటరు జాబితాలో పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు వచ్చిన వారి వివరాలు సరిచూసుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ బాక్స్ కు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సీలు వేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించే సిబ్బంది పనితీరును పరిశీలించిఎలాంటి పొరపాట్లు జరగకుండా విధులు నిర్వహించాలన్నారు. పోస్టల్ బ్యాలెట్స్ ప్రక్రియ పూర్తయ్యాక ఆయా వార్డుల వారీగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్స్ ను సంబంధిత ప్రిసైడింగ్ అధికారులకు అప్పగించాలని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, మాస్టర్ ట్రైనర్స్ వెంకటేష్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

### పూసల్ పహాడ్ టాలెంట్

## టెస్ట్‌కు విశేష స్పందన

**మొదటి పేజీ తరువాయి భాగం..**

నిరంతరంగా నిర్వహిస్తూ వస్తున్నామని ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు, విద్యార్థుల తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ఉందని పేర్కొంటూ అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. పేట జిల్లాను విద్యారంగంలో తొలి స్థానంలో నిలపడం లక్ష్యంగా ఈ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఈఎస్ఓ నాగార్జున్ రెడ్డి, జీహెచ్ఎం సురేష్ కుమార్, తపస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహ, రవీందర్, జిల్లా సైన్స్ ఆఫీసర్ భాను ప్రకాష్, జిల్లా కోశాధికారి కిషోర్ కుమార్, రవీందర్ రెడ్డి, రామ్మోహన్, మండలాల అధ్యక్ష కార్యదర్శులు నర్సింలు, రాకేష్, రమేష్, బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అరవై ఐదేళ్ల ఏళ్ల వృద్ధురాలి నేత్ర దానం

**మరో ఇద్దరికి చూపునిచ్చిన మహిళ**



నేత్రాలను ఎల్వీ ప్రసాద్ ల్యాబ్‌కు అందజేస్తున్న దృశ్యం

**నర్వ, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నారాయణ పేట జిల్లా నర్వ మండల పరిధిలోని పాతర్చేడ్ గ్రామానికి చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు పులుసు అమ్మక్క నేత్రదానం చేసి తన మరణానంతరం మరో ఇద్దరు వ్యక్తులకు ఈ లోకాన్ని చూసే మహత్తర అవకాశాన్ని కల్పించారు. ఆమె కుమారులు నర్సింలు, రమేష్ కోరిక మేరకు అమ్మక్క నేత్రాలను ఆదివారం హైదరాబాద్ కు చెందిన ఎల్వీ ప్రసాద్ ల్యాబ్ కు అందజేశారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ కందుకూరి అశోక్ కుమార్ మాట్లాడుతూ నేత్రదానం చేయడంవల్ల ఇద్దరు వ్యక్తులకు ప్రపంచాన్ని చూసే అదృష్టం కల్పించినట్లయ్యిందన్నారు. కుటుంబ సభ్యులు పులుసు రమేష్, నర్సింలు లను క్లబ్ సభ్యులు, డాక్టర్ లు, గ్రామస్తులు అభినందించారు.

## ఫిల్టర్ ఇసుక టిప్పర్, జెసిబిలను సీజ్ చేసిన పోలీసులు

**నవాబుపేట, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** నవాబుపేట పోలీస్ అధికారులు రాత్రిపూట పోలీసులు గస్తీలో భాగంగా అనుమతులు లేకుండా అక్రమంగా ఫిల్టర్ చేసి జెసిబి టిఎస్ 15 ఈకె 6673 సహాయంతో టిఎస్ 32 టి 3585 టిప్పర్ లో ఇసుకను డంపు చేస్తుండగా సమాచారం అందుకున్న పోలీసులు ఖానాపూర్ కు చెందిన సాకలి నరసింహులు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని నవాబుపేట పోలీస్ స్టేషన్ కి తరలించారు. అక్రమంగా అనుమతులు లేకుండా ఫిల్టర్ ఇసుకను రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మండల పోలీస్ అధికారులు ఈ సందర్భంగా తెలియజేశారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

**18వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి పిడి జయానందం ఇంటి ప్రచారం**



ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

**వనపర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వనపర్తి పట్టణంలోని 18 వ వార్డులో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి. పిడి జయానందం, కార్యకర్తలు, నాయకులు అభిమానులతో కలిసి ఇంటింటిప్రచారం చేపట్టారు. నిత్యం ప్రజల మధ్యలోనే ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని.. ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి పని చేస్తానని హామీ ఇచ్చారు. హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి. ఓటర్లను అభ్యర్థించారు.

## శ్రీశైలనికి శివ స్వాముల పాదయాత్ర



**దామరగిద్ద, ఫిబ్రవరి8 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల పరిధిలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన శివ స్వాములు ఆదివారం శ్రీశైలనికి పాద యాత్రగా బయలుదేరారు. 41 రోజుల పాటు శివదీక్ష చేపట్టిన శివస్వాములు ఆదివారం ఉదయం హనుమాన్ దేవాలయంలో శివకుమార్ స్వామి, గురు స్వాములు ఇరుముడి కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించరు. అనంతరం గ్రామ మహిళలు మంగళహారతితో గ్రామ శివారు వరకు శివ స్వాములను శ్రీశైలనికి పాదయాత్రగా సాగనంపారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు, కన్య స్వాములు, దాదాపు 40 మంది శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లారు.

## శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి :డిఎస్పి వెంకటేశ్వర్లు

**దేవరకద్రలో పోలీస్ ఫ్లాగ్ మార్చ్**

**దేవరకద్ర, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:**మున్సిపల్ ఎన్నికలను శాంతియుతంగా వాతావరణంలో నిర్వహించాలని డిఎస్‌పి వెంకటేశ్వర్లు సూచించారు. ఆదివారం మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా దేవరకద్రలో పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. జిల్లా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈనెల 11వ తేదీన మున్సిపాలిటీ ఎన్నికల పోలింగ్ ఉన్న సందర్భంగా దేవరకద్రలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని తెలిపారు. ప్రజలందరూ నిర్భయంగా వచ్చి ఓటు వేసుకోవాలని, అభ్యర్థులు ఎవరైనా ప్రలోభాలకు గురిచేసిన, భయబ్రాంతులకు గురిచేసిన 100 డయల్ లేదా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన మేము వచ్చి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ సిఐ రామకృష్ణ, దేవరకద్ర ఎస్సై నాగన్న చిన్న చింతకుంట, భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల ఎస్ఐలతో పాటు 40 మంది పోలీసులు పాల్గొన్నారు.

## పాలమూరు పుర పోరులో కాంగ్రెస్‌దే హవా

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్**

**రాజాపూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోందని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులే అత్యధికంగా విజయకేతనం ఎగరవేస్తారని కాంగ్రెస్ పార్టీ రాజాపూర్ మండల అధ్యక్షులు కత్తెర కృష్ణయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ మున్సిపాలిటీలోని 41 వార్డు అభ్యర్థి స్వప్న లక్ష్మణ్ యాదవ్ గెలుపు కోసం తాను ప్రచారంలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రచారంలో ఎటు చూసినా హస్తం హవానే కనిపిస్తోందని, స్వప్న లక్ష్మణ్ యాదవ్ గెలుపు ఖాయమని ఈ సందర్భంగా కత్తెర కృష్ణయ్య యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రచారంలో పాల్గొన్న వారిలో కావేరమ్మపేట మాజీ సర్పంచ్ బుక్క వెంకటేష్ , యూత్ కాంగ్రెస్ జాతీయ కన్వీనర్ నరసింహ యాదవ్, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ నాగసాల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్ పల్లి గ్రామానికి చెందిన ఎండి షఫీ విలేఖరి కూతురు వివాహ వేడుకల్లో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి శాలువాతో ఘనంగా నాయకులు సన్మానించారు. ఈ సందర్భంగా దేవరకద్ర మండలానికి చెందిన విలేఖరి షఫీ కూతురు వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, కురుమూర్తి చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, గోపన్ పల్లి సర్పంచ్ బాలరాజ్, బసవాయిపల్లి సర్పంచ్ శివకుమార్, ఫక్రుద్దీన్, విక్రమ్ కుమార్ రెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, గోపన్ పల్లి మాజీ సర్పంచ్ ఫకీరన్న,రాంబాబు, శ్రీకాంత్ రెడ్డి, కోన రాజశేఖర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 21వ వార్డులో మారిన సమీకరణాలు..

**గెలుపు దిశగా బిజెపి అభ్యర్థి గూండా సంతోష్?**

**21వ వార్డును నెంబర్ వన్ గా చేస్తానని ప్రకటన**

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 21వ డివిజన్లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. 21వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థిగా గూండా సంతోష్ పోటీలో ఉన్నారు. ఇప్పటికే మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ గూండా సంతోష్‌కు మద్దతుగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు. సంతోష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు అభివృద్ధికి తన సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని అరుణ హామీ ఇచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లో మేయర్ పీఠాన్ని బిజెపి దక్కించుకుంటుందంటూ పట్టణంలో పెద్ద ఎత్తున ప్రచారం చేయడంతో బిజెపి అభ్యర్థులకు మరింత కలిసి వచ్చే ఆకాశం గా ఉన్నట్లు చెప్పవచ్చు. ఈ సందర్భంగా డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థి సంతోష్ మాట్లాడుతూ వార్డులో 100 అండర్ గ్రౌండ్, డ్రైనేజీ, వీధిదీపాలు పారిశుద్ధ్య పనులు చేపడుతానని, ప్రతి ఒక్కరికి ఎల్లవేళలా అందుబాటులో వార్డులోనే ఉంటానని స్పష్టమైన హామీ ఇచ్చారు. తనతోపాటు తన కుటుంబ సభ్యులు అన్నదమ్ములు కూడా వార్డు అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని అందరికీ అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా తెలిపారు. ఎవరికి ఏ విధమైన ఆపద వచ్చినా పార్టీ పరంగా తన వ్యక్తిగతంగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వంతోనే కాదు కేంద్ర ప్రభుత్వం తోనూ పెద్ద ఎత్తున నిధులను తీసుకొచ్చి వార్డును నెంబర్ వన్ గా అభివృద్ధి చేస్తానని తనను గెలిపించి ఆశీర్వదించాలని వార్డు ప్రజలను కోరారు.

## ఘనంగా రెడ్డి ఆత్మీయ సమ్మేళనం

**వనపర్తిలో ఐక్యత, సేవా సంకల్పానికి నాంది**

**వనపర్తి, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా కేంద్రంలోని రెడ్డి కళ్యాణ మండపం, నాగవరం వద్దిరాంరెడ్డి కాలనీలో రెడ్డి సేవా సమితి వనపర్తి జిల్లా ఆధ్వర్యంలో ఆదివారం రెడ్డి ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి రెడ్డి సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ఐక్యతను చాటారు.ఈ సందర్భంగా ఇటీవల ఎన్నికైన రెడ్డి గ్రామ సర్పంచ్లకు ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు. అలాగే గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ ఆ రంగంలో విశేష కృషి చేస్తున్న రైతులకు రైతు రత్న పురస్కారాలు ప్రదానం చేశారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన యువతను, వివిధ ప్రైవేటు రంగాల్లో ప్రతిభ కనబరిస్తున్న యువకులను ప్రశంసా పత్రాలు, శాలువాలతో సన్మానించారు. యువత విజయం సమాజానికి స్ఫూర్తినిస్తుందని వక్తలు పేర్కొన్నారు. అదేవిధంగా రెడ్డి సేవా సమితి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న సభ్యులను, అలాగే సమితికి నిరంతరం ఆర్థిక సహాయం అందిస్తున్న దాతలను ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రెడ్డి సేవా సమితి అధ్యక్షులు తలకంటి నారాయణరెడ్డి వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ రెడ్డి కమ్యూనిటీ ఐక్యత, సేవా భావనతో ముందుకు సాగాలని, విద్య, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో సమాజం బలపడేలా సమితి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తూము ఇంద్రసేనారెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్ రెడ్డి,కార్యదర్శి కోటేశ్వర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, అధ్యక్ష, కార్యదర్శులు తలగంటి నారాయణరెడ్డి, మందడి మేఘారెడ్డి, సభ్యులు నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వక్తలు ఎద్దుల రాజ వర్ధన్ రెడ్డి, బుసిరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, లావణ్య రమణారెడ్డి, మిరాసిపల్లె కొండారెడ్డి కృపాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజాపూర్ మూడో వార్డులో నీటి సమస్యకు చెక్

**రాజాపూర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** రాజాపూర్ మండల కేంద్రంలోని మూడో వార్డులో గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బోరుబావిని వార్డు సభ్యుడు ఆదిత్య సర్పంచ్ కావలి రామకృష్ణ దృష్టికి తీసుకుపోవడంతో ఆదివారం సమస్యను పరిష్కరించినట్లు వార్డు సభ్యులు ఆదిత్య తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బోరు బావికి మరమ్మతులు చేయడం పట్ల వార్డు సభ్యులు ఆదిత్య, గ్రామ సర్పంచ్ రామకృష్ణకు వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## 24వ డివిజన్‌లో కాంగ్రెస్ జోరు..

**కార్పొరేటర్ అభ్యర్థి రాధ గోవర్ధన్ గౌడ్‌కు పెరుగుతున్న మద్దతు**

**మహబూబ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ కార్పొరేషన్ లోని 24వ డివిజన్ కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాధా గోవర్ధన్ గౌడ్ రోజుకు మద్దతు పెరుగుతూ వస్తున్నట్లు తెలుస్తున్నది. అధికార పార్టీ అభ్యర్థి కావడం, ఇప్పటికే వార్డులో డ్రైనేజీ సిసి రోడ్లు వీధి దీపాల లాంటి సమస్యలు పెద్ద ఎత్తున పరిష్కరించడమే ఎందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. తమకు అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు తమ బాగోగులను చూసుకుంటూ వార్డును అభివృద్ధి చేసే నాయకుడే తమకు కావాలని ప్రజలు బలంగా నమ్మి రాధా గోవర్ధన్ వైపు అడుగులు వేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. తమకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఆశీర్వదించి గెలిపించాలని వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అభ్యర్థి రాధా గోవర్ధన్ గౌడ్ తెలిపారు.

## 1న సెలవు ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మునిసిపాలిటీల ఎన్నికలకు నోటిఫై చేసిన ప్రాంతాలలో ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజున ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి విజయేందిర బోయి ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణకు పోలింగ్ స్టేషన్‌లు ఉన్న అన్ని ప్రభుత్వ భవనాలు, విద్యాసంస్థల భవనాలు , పోలింగ్ నిర్వహణకు అవసరమైన ఇతర భవనాలలో పోలింగ్ ముందు రోజున ఫిబ్రవరి 10 వ తేదీన, పోలింగ్ రోజు అంటే ఫిబ్రవరి 11న స్థానిక సెలవు దినంగా పాటించాలని ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, దేవరకద్ర , భూత్పూర్ మునిసిపాలిటీల ప్రాంతాలలో ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థలకు ఆ సంస్థలలో పనిచేసే ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి వీలుగా స్థానిక సెలవుగా ప్రకటించారు. మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, ఎన్నికల కోసం నోటిఫై చేయబడిన దేవరకద్ర, భూత్పూర్ మునిసిపాలిటీ ప్రాంతాలలో, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం, 1881 ప్రకారం, పోలింగ్ రోజు అంటే పోలింగ్ రోజున ఫిబ్రవరి 11 న సెలవు దినంగా ప్రకటించారు.మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, దేవరకద్ర, భూత్పూర్ మునిసిపాలిటీల ఎన్నికలకు నోటిఫై చేయబడిన ప్రాంతాలలో పోలింగ్ ముగియడానికి నిర్ణయించిన సమయానికి 48 గంటల ముందు, ఓట్ల లెక్కింపు రోజున మద్యం అమ్మకాలు నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# ప్రలోభాలకు తెరలేపిన పార్టీలు

- ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు..
విచ్చల విడిగా మద్యం,పైకం పంపిణీ
- రోజుకు రూ.లక్షల విలువ చేసే మద్యం సరఫరా
- ప్రతిపక్ష,విపక్షాల కంటే
పంపిణీలో అధికార పార్టీదే పైచేయి
- ప్రచారాలకు నేటి సాయంత్రం ఐదింటికి తెర



**భూత్పూర్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** స్థానికంగా జరిగే మున్సిపల్ ఎన్నికలు పార్లమెంట్,అసెంబ్లీ ఎన్నికల్ని తలపిస్తున్నాయి. ఎన్నికలకు గడువు రెండ్రోజులే మిగిలి ఉండడంతో ఆయా పార్టీల అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు నిర్వహిస్తూ,ఎన్నికల నియమావళికి తిలోధాకాలిస్తూ ప్రలోభాలకు తెరలేపుతున్నారు.పగలు డబ్బులు, రాత్రిళ్లు విచ్చలవిడిగా మద్యం సరఫరా చేస్తున్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం ఒక్కో అభ్యర్థి రు.లక్ష మాత్రమే ఖర్చు చేయాలనే నిబంధనున్నా..అవేమి లెక్కచేయకుండా ఒక్కో అభ్యర్థి రోజుకు నగదు కాకుండా లక్షల విలువ చేసే మద్యం సీసాలను విచ్చలవిడిగా ఓటర్లకు పరోక్షంగా,రహస్యంగా సరఫరా చేస్తున్నారు. కళ్లముందు తతంగం జరుగుతున్నా అధికారులు,పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు బాహాటంగా వినవస్తున్నాయి. డబ్బు,మద్యం ప్రతిపక్ష,విపక్షాల కన్నా అధికార పక్షం నేతలే అధికంగా సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు లేకపోలేవు.ప్రజాస్వామ్యంలో నైతిక విలువలకే విలువ లేకుండా మంచితనంతో కాకుండా దైర్జన్యం,డబ్బులు పంపిణీ,మద్యం సరఫరాలకే అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి.భూత్పూర్ మున్సిపాలిటీలోని పదివార్డులలో ఇదేతంతు నడుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.ముఖ్యంగా మున్సిపాలిటీలోని ఒకటి,నాలుగు,ఎనిమిది,తొమ్మిది,పది వార్డులలో ఈ పంపిణీలు,సరఫరాలు అధికంగా ఉన్నట్లు తెలుస్తోంది.ఈ వార్డులలో అధికార పార్టీ నేతలు తమ అభ్యర్థుల్ని గెలిపించుకునేందుకు న్యాయబద్ధంగా కాకుండా నయానో..ప్రలోభాలతోనే దొడ్డిదారిన ఓట్లు దండుకునేందుకు విశ్వప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలిసింది.అధికార పక్షం నేతలు ఇలా విచ్చలవిడిగా పంపిణీ పాల్పడుతుంటే చేసేది లేక ప్రతిపక్ష,విపక్షాల నాయకులు ఓటర్ దేవుళ్లను ప్రసన్నం చేసుకునేందుకు ఓటర్లకు ఎంతో కొంత ముట్టచెప్పేందుకు సిద్ధమైన్నట్లు సమాచారం.ఆది,సోమ,మంగళవారాల్లో ఈ తతంగం అధికంగా ఉండగలదన్న అభిప్రాయం రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమౌతోంది.ఈ నెల 11న జరిగే ఎన్నికలకు సోమవారం సాయంత్రం ఐదింటికల్లా ప్రచారాలకు తెరపడనుండడంతో ఆయా పార్టీలు,అభ్యర్థులు ఓటర్ దేవుళ్లను తమవైపు తిప్పుకునేందుకు మౌన ప్రచారాలకు సిద్ధమౌతున్నారు.ఈ సారి ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని అధికార కాంగ్రెస్,అధికార పార్టీకి ధీటుగా విజయం సాధించి పార్టీకి పూర్వవైభవం తేవాలని ప్రతిపక్ష బీఆర్ఎస్,వీలైనన్ని ఎక్కువ స్థానాలు గెలిచి బీజేపీ సత్తా చాటాలని కమలం పార్టీ తమ వంతు ప్రయత్నాలు సాగిస్తున్నాయి.ఆయా పార్టీల అభ్యర్థులు,నాయకులు తమ గుమ్మం ముందుకు వచ్చి హామీలతో పాటు ప్రలోభాలకు గురిచేస్తుంటే సామాన్య ఓటరు తబ్బిబ్బవుతున్నాడని చెప్పకతప్పదు.

# బీఆర్ఎస్ పాలనలోనే ప్రజాసంక్షేమం

-గతంలో మంచినీటికి తీవ్ర ఇబ్బంధులు
-కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రజా సంక్షోభమే..
-భూత్పూర్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



నాల్గొవార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కొబ్బరి బొండాంను సేవిస్తున్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



తొమ్మిదోవార్డులో వార్డు అభ్యర్థిని సంధ్య లావుడ్యతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మంత్రి

**భూత్పూర్,ఫిబ్రవరి 8,ప్రభాతవార్త :** మాజీ సీఎం కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజాసంక్షేమ కార్యక్రమాలు జరిగాయని,గతంలో తాగునీటి కోసం ఖాళీ బిందెలతో మహిళలు,బాలికలు కిలోమీటరు దూరం వెళ్లి నీటిని తెచ్చుకునేవారని,బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక మిషన్‌భగీరథ ద్వారా ఇంటింటికి కుళాయిల ద్వారా తాగునటిని అందించిన ఘనత బీఆర్ఎస్ అధినేత,మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు,మాజీ మంత్రి డాక్టర్ ఆవంచ లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం భూత్పూర్ పట్టణంలోని నాలుగు,తొమ్మిది,పది వార్డులలో పార్టీ నాయకులు,అభ్యర్థులతో ఆయన మున్సిపల్ ఎన్నికల ప్రచారం,రోడ్‌షో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన ఆయా వార్డులలో ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి గత బీఆర్ఎస్ ప్రభుత్వ పనితీరు,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును అడిగి తెల్సుకున్నారు.రాబోయే బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ మున్సిపల్ ఎన్నికలు పునాదిగా నిలుస్తాయని,ఓటర్లు అధికార పార్టీ ప్రలోభాలకు లొంగకుండా,నిజాయితీగా పనిచేసే పార్టీకి ఓటెయ్యాలని సూచించారు.బీఆర్ఎస్ పాలనలో మాజీ సీఎం కేసీఆర్ తాగునీరు,సాగునీటికి కొరతలేకుండా చూశారని,రైతులకు రైతు బంధు ఏడాదిలో మూడుసార్లు వేశారని పేర్కొన్నారు. కల్లబొల్లి మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారం చేపట్టిందని,అధికారం చేపట్టాక ఇచ్చిన హామీలను గాలికొదిలేసిందని విమర్శించారు.ఆడపడుచుల పెళ్లిళ్లకు తులం బంగారం,18ఏళ్ల నిండిన మహిళలకు నెలనెలా రు.2500పింఛన్,వయోవృద్ధులకు రు.4000పింఛన్,ఎకరానికి రు.15వేలు తదితర హామీలు సీఎం రేవంత్‌రెడ్డి గాలికొదిలేసి,తమ అధినేత కేసీఆర్‌పై నోటికొచ్చిన గాలిమాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు.నిస్వార్థ రాజకీయ సేవ చేసే బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ఈ ఎన్నికల్లో ఓటేసి గెలిపించాలని,కల్లబొల్లి మాటలు చెప్పి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్‌ను ఓడించి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.నాల్గొవార్డులో కౌన్సిలర్ అభ్యర్థి గద్దం ప్రేమ్‌కుమార్‌ను,తొమ్మిదోవార్డు అభ్యర్థి సంధ్యా లావుడ్యను,పదో వార్డు అభ్యర్థి కడప పద్మజలను అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. మధ్యాహ్నం ప్రచారంలో పాల్గొన్న మాజీ లక్ష్మారెడ్డి తమ పార్టీ అభ్యర్థులు,నాయకులతో కలిసి కొబ్బరి బొండాల విక్రయదారుని కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి గద్దం ప్రేమ్‌కుమార్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు.కొబ్బరి బొండాంను సేవించి కాసేపు సేదతీరారు.ఇక తొమ్మిదోవార్డులో చర్చిలో ప్రార్థనలు నిర్వహించి తమ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంధ్యా లావుడ్యను గెలిపించాలని కోరారు.పదోవార్డులో అభ్యర్థిగా బరిలో నిలిచిన కడప పద్మజను గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రోడ్‌షో నిర్వహించారు.మాజీ మంత్రి లక్ష్మారెడ్డి వెంట కార్పొరేషన్ మాజీ చైర్మన్ వాల్య నాయక్‌తో పాటు పార్టీ అభ్యర్థులు గద్దం ప్రేమ్‌కుమార్(నాల్గొవార్డు),సంధ్యా లావుడ్య(తొమ్మిదోవార్డు).కడప పద్మజ(పదోవార్డు)లతో పాటు పార్టీ భూత్పూర్ మండల అధ్యక్షుడు,మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సత్తూర్ నారాయణగౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆల సోదరుడు,అన్నాసాగర్ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డి,సత్తూర్ అశోక్‌గౌడ్,సత్తూర్ తిరపతయ్యగౌడ్,గొడుడు వెంకటరాజు,సత్తూర్ రాకేష్‌గౌడ్,వడ్ల బ్రహ్మయ్య,ఎండి యాసిన్,ఎండి ఆహ్మద్,ఎండి ఫసియోద్దిన్,ఎండి షాకీర్,సత్తూర్ సురేష్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వ్యాఖ్యలు అవాస్తవం

**కమిటీ సమష్టి నిర్ణయం మేరకు టికెట్ల కేటాయింపు , డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్**





సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక మాజీ మంత్రి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని డీసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కార్పొరేటర్ టికెట్లను ఎమ్మెల్యే నిర్ణయించారని మాజీ మంత్రి చెప్పడం అవాస్తవమని అన్నారు. ఎమ్మెల్యే, కాంగ్రెస్ కమిటీ సమష్టి నిర్ణయం మేరకు కార్పొరేషన్‌లో డివిజన్లకు టికెట్ల కేటాయింపులు జరిగిందని అన్నారు. మా పార్టీ అంతర్గత విషయంలో మాజీ మంత్రి జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే పట్ల మాజీ మంత్రి చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కృషి వల్లే మహబూబ్‌నగర్ కార్పొరేషన్ గా ఏర్పడిందన్నారు. రెండేళ్లలో కాంగ్రెస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో అందరం కలిసే ఉన్నామని, ఏ నిర్ణయమైనా సమష్టిగానే తీసుకుంటామని అన్నారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు భావిస్తున్నారని అన్నారు. ప్రజలంతా అభివృద్ధికి ఓటు వేయాలని నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ప్రతిపక్షాల మాటలను ప్రజల్లో నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. డివిజన్ లలో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం సీనియర్ నాయకులను పార్టీ ఇంఛార్జీలుగా నియమించినట్లు తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే ప్రభంజనం



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**దేవరకద్ర,ఫిబ్రవరి 8 ప్రభాతవార్త:** పదేళ్ల విధ్వంసం నుంచి వికాసం వైపు పయనిస్తున్న దేవరకద్ర మున్సిపాలిటీ. దేవరకద్ర మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమని ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం దేవరకద్ర మున్సిపాలిటీ మినుగోనిపల్లి గ్రామంలో ఎన్నికలలో భాగంగా విస్తృతంగా పర్యటించి గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. గత పాలనలో దేవరకద్ర పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రానున్న రోజుల్లో దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో మౌలిక వసతులు అభివృద్ధి పనులు మరింత వేగంగా జరుగుతాయని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. మినుగోన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జోగి గోవిందును, హస్తం గుర్తుపై ఓటు వేసి, భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు కృషి చేయాలి: కలెక్టర్



విద్యార్థుల ప్రతిభా,నైపుణ్యాలను చూస్తున్న కలెక్టర్ సంతోష్, జిల్లా అధికారులు



విద్యార్థుల ఎగ్జిబిషన్ పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా నూతన ఆవిష్కరణలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం గద్వాల ఆనం ద నిలయం వసతి గృహంలో ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించి, విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సైన్స్ ఎంతో అభి వృద్ధి చెందుతుందని అందుకు అనుగుణంగా విద్యార్థి దశ నుంచే కొత్త విష యాలను కనిపెట్టేందుకు విద్యార్థులకు అవసరమైన సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని ఎస్సీ సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఇక్కడ తమ ప్రదర్శనలను ఏర్పాటు చేయ దం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ప్రతి ప్రద ర్శన గురించి విద్యార్థులు క్షుణ్ణంగా కలెక్టర్ కు వివరించారు. విద్యార్థుల ప్రదర్శనలను తిలకించిన కలెక్టర్ వారిని ప్రశంసించారు. అనంతరం పలువురు విద్యార్థులు తమ యోగాసనాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత, వార్డెన్లు, తదితరులు పాల్గొన్నారు.


## కేంద్రం నిధులతో.. రాష్ట్రంలో ప్రచారం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పథకం కూడా ఇప్పటివరకు ప్రారంభించలేదని ఆరోపించారు. కేంద్రం ఇస్తోన్న రేషన్ బియ్యాన్ని కూడా ప్రధాని మోడీ ఫోటో లేకుండా రాష్ట్రం కాంగ్రెస్ ఫోటోలు పెట్టి ప్రజల్ని మోసం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. రాబోయే కాలంలో రాష్ట్రంలో బిజెపి డబల్ ఇంజిన్ సర్కార్ రావాలంటే ఇప్పటి ఎన్నికలే పునాది అవుతాయని అందుకే మూడవ డివిజన్లో ఖచ్చితంగా బిజెపి అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.మాజీ కౌన్సిలర్ రామాంజనేయులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భర్త సాక్షాత్తు ఎమ్మెల్యేతోనే అబద్దాలు మాట్లాడించిన ఘనత కాంగ్రెస్ అభ్యర్థికి దక్కుతుందన్నారు. రూ.40 లక్షల పనులు సొంత డబ్బులతో చేయించానని అవాక్కులు, చవాక్కులు మాట్లాడుతున్నాడని రూ.30 వేల పనులు చేసి రూ.30 లక్షల పనులుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించాడు. మట్టి మాఫియాకి తెరలేపిన ఘనత అతనిది కాదా అని ప్రశ్నించారు. మైనింగ్ శాఖకు రూ.1.26 కోట్లు బాకీ ఉంటే అప్పటి మాజీ మంత్రి అండదండలతో వాటిని ఎగ్గొట్టి, మళ్ళీ కాంగ్రెస్ లో చేరి అదే మైనింగ్ చేస్తున్నాడని విమర్శించారు.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు:డీఎస్‌పి

**మహబూబ్‌నగర్‌లో పోలీస్ అధికారుల తనిఖీలు**





తనిఖీలు చేస్తున్న పోలీస్ అధికారులు

**మహబూబ్‌నగర్ క్రైమ్, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డిఎస్పి వెంకటేశ్వర్లు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర ఉచిత వస్తువుల పంపిణీ జరగకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నామని తెలిపారు. ఎన్నికల సంఘం నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ప్రశాంతమైన వాతావరణంలో స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు జరిగేందుకు తోడ్పడాలని డిఎస్పి కోరారు.

## నేడు ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త :** 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 దృష్ట్యా ప్రతి సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.